క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి



మండవల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చిన్న కోడలు దూలం స్వాతి పసలపూడిలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. నాయకుడు మెండా సురేష్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణయాదవ్ పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: నియోజకవర్గంలో మంచి చేసిన నాయకులను మరువకుండా మరో పర్యాయం పట్టం కట్టాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సతీమణి వీరాకుమారి కోరారు. వదర్లపాడు గ్రామంలో ఎమ్మెల్యే డీఎన్నార్ విజయాన్ని కాంక్షిస్తూ ఆమె ఆదివారం ఇంటింట ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ లక్ష్మీ నాగదేవీ, ఎంపీటీసీ కనకరత్నం, గోపవరం సర్పంచ్ వసంతకుమారి, నాయకులు ఘంటసాల సురేష్, పంజా ఏసు, చందు, నాగు, నారాయణ, పెద్దిరాజు, గాలిబ్‌బాబు పాల్గొన్నారు.

కొండలమ్మ సన్నిధిలో భక్తుల సందడి

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకునేందుకు ఆలయం క్యూలో భక్తులు ఆదివారం బారులు తీరారు. అమ్మవారికి మహిళా భక్తులు పాల పొంగళ్లను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి తగు ఏర్పాట్లు చేశారు.

సుబ్బారాయుడిని దర్శించుకున్న భక్తులు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. స్వామి వారి పుట్టలోపాలు పోసేందుకు, పాలపొంగళ్లశాల వద్ద మహిళలు నైవేద్యాలు తయారుచేసేందుకు అధిక సమయం వేచి ఉండాల్సి వచ్చింది.

మహిళ మిస్సింగ్‌పై కేసు నమోదు

పామర్రు: మహిళ తప్పిపోయిన సంఘటనపై పామర్రు పోలీస్ స్టేషన్‌లో ఆది వారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు స్థానిక కొబ్బరితోటకు చెందిన శీలం కవిత వయస్సు 25 ఏళ్లు. ఈ నెల 11వ తేదీ రాత్రి తన ఇద్దరి పిల్లలను ఇంటి వద్ద వదిలి తన భర్తకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లి పోయింది. ఈ నేపథ్యంలో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

నేడు వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

కైకలూరు: వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయం సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుందని ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఆదివారం తెలిపారు. కైకలూరు నుంచి ఏలూరు వెళ్లే రహదారిలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పాత వినాయక ఆఫీసును ఇటీవల ఆధునికీకరించారు. దీనిని ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ప్రారంభించనున్నారు.

టీడీపీ నాయకులకు చేదు అనుభవం



గుడ్లవల్లేరు: మండలంలోని కొతవరంలో టీడీపీ నాయకులకు చేదు అనుభవం ఎదురైంది. ఆదివారం రాత్రి స్థానిక పెద దళితవాడలో డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలకు గుడివాడ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము తమ నాయకులతో పార్టీ జెండాలతో కలసి వచ్చారు. దీంతో స్థానిక దళితులు వ్యతిరేకించారు. అంబేడ్కర్ విగ్రహం వద్దకు పార్టీ జెండాలతో రావటం ఏమిటని ప్రశ్నించారు. టీడీపీ జెండాలను చూసిన యువకులు వైఎస్సార్ సీపీ జెండాలను చూపుతూ జగనన్నకు జై, కొడాలి నానికి జై అంటూ నినాదాలు చేశారు. స్థానిక పెద్దలు రంగంలోకి దిగి టీడీపీ జెండాలను వెనక్కు పంపించేయాలంటూ ఆ పార్టీ నాయకులకు చెప్పారు. టీడీపీ జెండాలు వెనక్కి తీసుకెళ్లటంతో పరిస్థితి సద్దుమణిగింది.

అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం జగన్ పాలన



గుడివాడలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



పామర్రులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్



కైకలూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

గుడివాడ టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలన సాగిస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. మండలంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తు గల అంబేడ్కర్ విగ్రహాన్ని జగన్‌మోహన్‌రెడ్డి నిర్మించారన్నారు. ఈరోజు భారత దేశంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలతో జీవిస్తున్నారంటే అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు.

– గుడివాడ పట్టణంలోని పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నాగవరప్పాడులోని అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు నీలం ప్రభాకరరావు, బండి గోవర్ధనరావు, పులి వెంకటేశ్వరరావు, సునీల్, మహేష్, రామారావు, రాజారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. ఇందిరాదేవి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: అంబేడ్కర్ జయంతి వేడుకలను మండలంలో వాడ వాడలా ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాలుగురోడ్ల కూడలిలో, ఉరుటూరులోని నల్లగుంట, చాట్లవానిపురంలో, చెన్నువానిపురంలో , పెదమద్దాలిలో, అడ్డాడలో, కొమరవోలు, జమీగొల్వేపల్లి తదితర గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మాట్లాడుతూ సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్నారు. ఎంపీపీ అశోక్‌కుమార్, మొవ్వ ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపరాణి, ఎంపీటీసీ సభ్యులు టీ శ్రీనివాసరావు, రత్నకుమారి, మహేష్, నాగ మల్లేశ్వరరావు, సర్పంచ్ కస్తూరి, ఉప సర్పంచ్‌లు బాల వెంకటేశ్వరరెడ్డి, నాయకులు వెంకటేశ్వరరావు, రాజు, సుబ్రమణ్యం, నత్తా నాని, అప్పిరెడ్డి, సింహా పాల్గొన్నారు.

మొవ్వలో..

మొవ్వ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పెదపూడి-కూచిపూడి ప్రధాన కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి, మొవ్వ, నర్సన్నపాలెం గ్రామాల్లోని విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.

అంబేడ్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి దిక్సూచీ

కైకలూరు/కలిదిండి/మండవల్లి: బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానం నేటి సమాజానికి దిక్సూచీగా మారిందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలో కైకలూరు తాలూకా సెంటర్, గోనెపాడు, భుజబలపట్నం, పల్లెవాడ, శీతనపల్లి, రాచపట్నం, వరహాపట్నం, జాన్‌పేట వంగలపూడి విజయ్ ఆధ్వర్యంలో నవయాన్ హ్యూమన్ రైట్స్ ఇనిషియేటివ్ ఆధ్వర్యంలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆదివారం పాల్గొన్నారు. ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉచ్చుల చిన రాజు, కో-ఆప్షన్ సభ్యుడు శ్యామ్‌సుందర్, హమీద్, రఫీ వివిధ గ్రామాల సర్పంచ్‌లు నవరత్నకుమారి, వసంతకుమారి, కాసులు, బలరామరాజు, రామతులసి, దుట్టా మణి, నాగమణి, మంగారావు, ఎంపీటీసీ సభ్యులు సూర్యనారాయణరాజు, సాధు కొండయ్య, పట్టపు బాలమ్మ, ఈదా కృష్ణవేణి, గాంధీ పాల్గొన్నారు.

కలిదిండిలో..

కాళ్లపాలెం, వెంకటాపురం, గుర్వాయిపాలెం, మద్వానిగూడెం గ్రామాల్లో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డీఎన్నార్ పాల్గొన్నారు. దళిత నాయకుడు బిరుదుగడ్డ కిషోర్ ఆధ్వర్యంలో దళిత యువత బైక్ ర్యాలీ చేశారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, నంబూరి శ్రీదేవి, మసిముక్కు వెంకటేశ్వరరావు, చాన్ బాషా, నల్లి రాజేష్, అబ్రహం పాల్గొన్నారు .

మండవల్లిలో..

మండలంలోని పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండవల్లి సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, కైకలూరు ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీరరాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ మెండా ఝాన్సీ, సురేష్, బేతపూడి ఏసేబురాజు తదితరులు పాల్గొన్నారు.



మొవ్వ మండలం నర్సన్నపాలెంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్



కలిదిండిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



గుడివాడలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు

ఘనంగా అంబేడ్కర్ జయంతి

ముదినేపల్లి రూరల్: స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిమ్మగడ్డ భిక్షాలు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, స్థానిక వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని చిగురుకోట, పెదకామనపూడి, ములకలపల్లి, గురజ గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: మండలంలోని అంబేడ్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయనకు వాడవాడలా ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం గుడ్లవల్లేరు, కొతవరం, డోకిపర్రు, పెంజెంద్ర, అంగలూరు గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు నాయకులు, అభిమానులు నివాళులర్పించారు.

లింగవరంలో..

గుడివాడరూరల్: మండలంలోని లింగవరం, చిరిచింతల గ్రామాల్లో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో చిరిచింతల సర్పంచ్ తోట రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు, అంబేడ్కర్ విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: వీరంకిలాకులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, గౌడ, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్లు శొంఠి వెంకటేశ్వరరావు, కంభపు రాంబాబు పాల్గొన్నారు. అగినపర్రు ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ కోట మణిరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కినేని సతీష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గణేష్ నివాళులర్పించారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: పెదపారుపూడి, గుర్విందగుంట, జమిదింటకుర్రు, వెంట్రప్రగడ గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గోగం సురేష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పానుగుమాటి రజిని, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోళ్ల సోమేశ్వరరావు, ఎస్సీ సెల్ కన్వీనర్ దొండపాటి రాంబాబు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, అప్పికట్ల అశాజ్యోతి, మూల్పూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు. మండలంలోని వెంట్రప్రగడ పంచాయతీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి సగుర్తి నరేష్, వీఆర్వో చాట్ల అజయ్‌కుమార్ నివాళులర్పించారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: తోట్లవల్లూరులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. స్థానిక మార్కెట్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ పెనుమత్స రాధిక పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, నాయకులు మోర్ల రామచంద్రరావు, నడకుదురు రాజేంద్ర, చింతలపూడి గవాస్కర్‌రాజు, పీఎస్ కోటేశ్వరరావు, మర్రెడ్డి శేషిరెడ్డి, చింతా రాజా, సోలే నాగరాజు, షేక్ లతీఫ్ పాల్గొన్నారు.



వీరంకిలాకులో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తోట్లవల్లూరులో నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజామణి తదితరులు

అంబేడ్కర్ అందరివాడు

కైకలూరు: బీఆర్ అంబేడ్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, ఆయన అందరివాడని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కుమారులు వినయ్‌కుమార్, శ్యామ్ ఫణికుమార్ పేర్కొన్నారు. లోకుమూడి గ్రామ యూత్ సభ్యులు అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఏలూరు వద్ద ఎమ్మెల్యే కుమారులను కలసి నినాదాలు చేశారు.

సీఎం జగన్‌పై దాడి కూటమి కుట్రే

పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. స్థానిక నూతన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ ప్రాణాలే లక్ష్యంగా కూటమి దాడికి తెగపడిందన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా కలిసినప్పటికీ జగన్‌కు ప్రజల్లో లభిస్తున్న ఆదరణ చేసి ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. చంద్రబాబే తన తొత్తులతో జగన్‌పై దాడి చేయించారని ఆరోపించారు. బాబుకు బుద్ధి చెప్పే సమయం దగ్గరలోనే ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు బటన్‌లను ఫ్యాన్ గుర్తుపై నొక్కి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

లోకేష్ మాటలు దారుణం

సీఎం జగన్‌కు రాయి తగిలి ఇబ్బంది పడుతుంటే నారా లోకేష్ మాత్రం ఆ రాయి తాడేపల్లి నుంచి వచ్చిన రాయి అని వ్యంగ్యంగా మాట్లాడటం దారుణం అన్నారు.

నేడు గుడివాడలో సీఎం సభకు హాజరుకావాలి

సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దెబ్బతగలడంతో గుడివాడలో 14వ తేదీన జరగాల్సిన సిద్ధం బహిరంగ సభను ఈ నెల 15వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలనుంచి వేలాదిగా వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు సిద్ధం సభకు హాజరు కావాలని కోరారు.

సీఎంపై దాడి పిరికిపంద చర్య

ముదినేపల్లి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి పిరికిపంద చర్యగా ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అభివర్ణించారు. ముదినేపల్లిలో ఆదివారం ఆయన మాట్లాడుతూ విజయవాడలో బస్సు యాత్ర నిర్వహిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం దారుణమన్నారు. ఇలాంటి దాడులు ఇకముందు జరిగితే వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎలాంటి పరిస్థితుల్లోనూ సహించబోరని హెచ్చరించారు.



పామర్రులో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

సీఎం జగన్‌పై దాడి చంద్రబాబు కుట్రే

పమిడిముక్కల: సీఎం జగన్‌పై దాడి చంద్రబాబు కుట్రేనని గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు విమర్శించారు. సీఎం జగన్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ వీరంకిలాకులో ఆదివారం ప్రార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, నాయకులు పాతూరి చంద్రపాల్, కూరపాటి రాణి, మట్టా మహేష్, శ్రీనివాసరాజు, బండ్రపల్లి జాకబ్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

రాళ్ల దాడి దుర్మార్గం

తోట్లవల్లూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్ల దాడికి పాల్పడటం దుర్మార్గమైన చర్యని, దీనికి కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని తోట్లవల్లూరు ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కిలారం శ్రీనివాసరావు నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు సీఎం జగన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నడకుదురు రాజేంద్ర, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, నాయకులు పీఎస్ కోటేశ్వరరావు, మర్రెడ్డి శేషిరెడ్డి, గాదె సురేంద్రరెడ్డి, చింతలపూడి గవాస్కర్‌రాజు, మరీదు మధుబాబు, తిరుమలశెట్టి వాసు, షేక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



వీరంకిలాకులో నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుడివాడలో..

గుడివాడ టౌన్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై జరిగిన రాళ్ల దాడిని వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం ఖండించారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని కొడాలి నాని ఎన్నికల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వక్తలు దాడిని ఖండించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మెండా చంద్రపాల్, రూరల్ మండల ఎంపీపీ గద్దే పుష్పరాణి, మట్టా జాన్‌విక్టర్, నాగమణి, మాదాసు వెంకటలక్ష్మీ కుమారి పాల్గొన్నారు.

– స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఎస్సీ సెల్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాళ్లదాడిని నాయకులు ఖండించారు. వెంపటి సైమన్, ఏలేటి విలియం జోషి, కేజే విక్టర్‌పాల్, రేమల్లి నీలాకాంత్, కొంగల దిలీప్‌కుమార్, తాళ్లూరి ప్రశాంత్, మెండా రవికుమార్, సువర్ణబాబు, కృపారావు, పి. మహేష్, కర్రా నాని, తోట బలరామ్ పాల్గొన్నారు.



తోట్లవల్లూరులో మాట్లాడుతున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి



గుడివాడలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

గుడివాడరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే చంద్రబాబు అండ్ కో దాడులకు తెగబడుతున్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ విమర్శించారు. మండలంలోని లింగవరంలో ఆదివారం ఎంపీపీ గద్దే పుష్పరాణి, వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ విజయవాడలో నిర్వహిస్తున్న రోడ్‌షోలో దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి, అతని వెనుకాల ఎవరు కుట్ర పన్నారనే విషయాలను త్వరితగతిన పోలీసులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఎం జగన్ త్వరగా కోలుకోవాలని సర్వమత పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, నాయకులు శాయిన నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోలుకోవాలంటూ పూజలు



గుడివాడ టౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరగా కోలుకుని ప్రజల్లోకి రావాలని కోరుకుంటూ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్‌లోని విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో వైఎస్సార్ సీపీ నాయకులు 108 కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చుండూరి శేఖర్, పుల్లేటికుర్తి కృష్ణ, నారాయణ, లంకపల్లి జర్మియ, పుల్లేటికుర్తి వినయ్, మహిళా కార్యకర్తలు మూడెడ్ల ఉమ, మచ్చ పద్మ, హారిక, దేవి, సునీత పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోలుకోవాలని కోరుకుంటూ వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని ఆదివారం ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. కొండలమ్మ ఆలయ చైర్మన్ శేషం గోపి, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు, ఎంపీటీసీ సభ్యుడు దిలీప్‌కుమార్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కొడాలి నాని ప్రచారానికి విశేష స్పందన

గుడివాడ టౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. 18వ రోజు స్థానిక 11వ వార్డులో ఆదివారం ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలు, ముస్లిం నాయకులు కొడాలి నానికి ఘన స్వాగతం పలికారు. స్థానిక ముబారక్ సెంటర్ నుంచి కొడాలి నానిని ఊరేగింపుగా వార్డులోకి ఆహ్వానించారు. మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ, మైనార్టీ సెల్ నాయకుడు మహ్మద్ ఖాసీం(ఆబు), అబ్దుల్ గఫార్, షేక్ సయ్యద్, ఎండీ జాఫర్, అబ్దుల్ రషాద్, అబ్దుల్ కరీంమీరా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గడప గడపకు తిరుగుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ప్రజలు అధిక సంఖ్యలో నానికి మద్దతు పలికారు. మహిళలు హారతులు ఇస్తూ ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ముస్లిం పెద్దలు ప్రార్థనలు చేసి అల్లా దీవెనలు కొడాలి నానికి ఉండాలని కోరారు. మసీదులో నాని కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మైనార్టీలకు జగన్ మోహన్‌రెడ్డి అన్ని వేళలా అండగా ఉంటారని, ముస్లింలు జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి, వైఎస్సార్ సీపీని గెలిపించాలని నాని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంస్థల అధ్యక్ష కార్యదర్శులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



ప్రార్థనలు చేస్తున్న ముస్లిం పెద్దలు

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

పామర్రు: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతిఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని అగ్నిమాపక కేంద్రం అధికారి ఎస్.రాంబాబు పేర్కొన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్నిమాపక వారోత్సవాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు.

మొవ్వ: ఈ నెల 20వ తేదీ వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలను మొవ్వ గ్రామంలోని అగ్నిమాపక కేంద్రంలో తహసీల్దార్ సీహెచ్ వెంకటలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఫైర్ జెండాను ఆవిష్కరించి, అమరులైన సిబ్బందికి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే అగ్నిమాపక పరికరాల స్టాల్స్‌ను ప్రారంభించారు.

గుడివాడ టౌన్: అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక శాఖ గుడివాడ అధికారి జె. ఆంజనేయులు అన్నారు. ఆదివారం స్థానిక ఫైర్‌స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. తొలుత వారోత్సవాల బ్రోచర్లు ఆవిష్కరించారు.

కైకలూరు: అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు స్థానిక ఫైర్ ఆఫీసర్ క్రాంతి కుమార్ తెలిపారు. మొదటి రోజు వారోత్సవాలను అగ్నిమాపకశాఖ కార్యాలయంలో ప్రారంభించారు.